www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745


# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -325 ఆదివారం 9 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts






# ఢిల్లీ గడ్డపై కమల వికాసం





ఇక డబుల్ ఇంజన్
సర్కార్‌కు రంగం సిద్ధం
ఆప్‌ను ఊడ్చి పారేసిన
రాజధాని ఢిల్లీ ప్రజలు
జైలుకెళ్లిన ఆప్
నేతలంతా ఓటమి
పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో
కేజ్రీవాల్ పరాజయం
చివరి రౌండులో
బయటపడ్డ సిఎం అతిషి
ఖాతా కూడా తెరవని
కాంగ్రెస్ పార్టీ

2లో

## రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

**ఆర్థికమంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ**

**ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి**



2లో

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

**పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి - ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ప్రజావినికిడి,

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్లు ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన**మిగతాది** 2లో...



## మీసేవలో సవరణలకే అవకాశం

**కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తులస్వీకరణ లేదు**
**అలాంటి ఉత్తర్వులుఏవీ జారీ చేయలేదు**
**పౌరసరఫరాలశాఖస్పష్టీకరణ రేషన్‌కార్డుల జారీనిఆపలేదు : ఎన్నికల సంఘం వివరణ**



2లో.

## 30నెలల్లో మీరాలం బ్రిడ్జ్

ప్రముఖ పర్యాటక
ప్రాంతంగా బ్రిడ్జిని తీర్చిదిద్దాలి
90 రోజుల్లోబ్రిడ్జి డిపిఆర్‌ను
సిద్ధం చేయాలి
గ్రేటర్ పరిధిలో చేపట్టినఅభివృద్ధి
పనులపై అధికారులతో
సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



హైదరాబాద్ ఫిబ్రవరి8(ప్రజావినికిడి, అత్యంత ప్రముఖ ప్రాంతంగా మీరాలం బ్రిడ్జిని తీ ర్చిదిద్దాలి. 90 రోజుల్లో మీరాలం చెరువు పై నిర్మిస్తున్న బ్రిడ్జికి సంబంధించిన డిపిఆర్‌ను పూర్తి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆ దేశించారు. 30 నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూ ర్తి కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్ప ష్టం చేశారు. మీరాలం చెరువుపై నిర్మిస్తు న్న బ్రిడ్జికి సంబంధించి అధికారులకు ము ఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీ హెచ్‌ఎంసీకి సం బంధించి గ్రేటర్ పరిధి లో చేపట్టిన అభివృద్ధి పనులపై సిఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ చి న్నపిల్లలను దృష్టిలో ఉంచుకొని మీరాలం బ్రిడ్జి పరిసరాలను ఆహ్లాదకరంగా రూపొందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ నిర్మాణంలో భాగంగా 2.425 కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం అధికారులు మూ డు ప్రతిపాదనల ను చేశారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న కొ త్త ఫ్లై ఓవర్లపై మరింత లోతుగా అధ్యయ నం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. రోడ్ల వెడల్పుకు సంబంధించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

ప్రస్తుతం జరిగిన సమీక్షకు సంబంధించి రెండు రోజుల్లో సమగ్ర సమాచారంతో రా వాలని సిఎం సూచించారు. ఈ సమీక్షలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ము న్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?



2లో.

బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు
తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్

# రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

## ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

న్యూఢిల్లీ,,ఫిబ్రవరి8ప్రజావినికిడి, డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. 'రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం' అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30–35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు– రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు..! : తెలంగాణ బిజెపి ఆసక్తికర ట్వీట్



హైదరాబాద్:ఫిబ్రవరి8ప్రజావినికిడి,
ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు ఇచ్చారని తెలంగాణ బిజెపి వ్యంగ్యాస్త్రాలు సంధించింది. తెలంగాణ బిజెపి తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా ఈ సెటైరికల్ ట్వీట్ చేసింది. గత రాష్ట్ర ఎన్నికల సమయంలో రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గాడిద గుడ్డు ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడిద గుడ్డును నెత్తిన పెట్టుకోని ప్రచారంలో పాల్గొన్న ఫోటోను విస్తృత ప్రచారం చేశారు.ఇప్పుడు అదే ఫోటోను బీజేపీ ఉపయోగించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ టి బిజెపి ట్వీట్ వేసింది. చేయి సింబల్ సైతం గుండు సున్నా చూపిస్తున్న విధంగా వీడియోలో కన్పిస్తోంది. ఈ ట్వీట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు 2025 సందర్భంగా బాలక్బుద్ధి, గుంపుమేస్త్రి కోసం ప్రత్యేక పాట అంటూ ఆ వీడియోను బిజెపి షేర్ చేసింది

## కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి మరీ తంతారు

### అసమర్థ పాలనతోనే వారికి ఈ దుస్థితి : మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,:సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, ఒకవేళ వెళితే మాత్రం వెంటపడి మరీ తంతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం తెలంగాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్లను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతారని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉందని తెలిపారు. కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.

## మీసేవలో సవరణలకే అవకాశం

హైదరాబాద్:ఫిబ్రవరి8ప్రజావినికిడి, రాష్ట్రంలో ఆహారభద్రత(రేషన్) కార్డుల్లో మార్పుచేర్పులపై మాత్రమే ఈదఫా అవకాశం ఉంటుంది. ఇటీవల ప్రజలు ప్రజావాణి, గ్రామసభలు, ప్రజా పాలన సేవాకేంద్రాలకు అందిన ధరఖాస్తులను పరిశీలించాలని మాత్రమే మీ సేవా డైరెక్టర్‌కు లేఖ రాసినట్లు పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. అంతర్గతంగా ఉన్న ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రచారం జరిగింది. దాంతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అర్హత కలిగిన వారు కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవా కేంద్రాలను ఆశ్రయించడంతో గందరగోళం చోటుచేసుకుంది.దాంతో ఈ విషయం పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి రావడంతో శనివారం సాయంత్రం పౌరసరఫరాల శాఖ ఈ అంశంపై స్పందించి వివరణ ఇచ్చింది. ఈలోగా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలతో రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిలిచిపోయిందని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ అంశంపై కొత్త రేషన్ కార్డు లకు బ్రేక్ అంటూ వస్తున్న వార్తలపై ఎన్నికల కమిషన్ అధికారికంగా వివరణ ఇచ్చింది. ఆ వార్తలు నిజం కాదని పేర్కొంది. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను, వాటిలో మార్పులు, చేర్పులను నిలిపివేస్తున్నట్లుగా ఎన్నికల ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని తెలంగాణ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సి.సుదర్శన్ రెడ్డి ప్రకటన జారీచేశారు.

# కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

**బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం**
**క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి**
**ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు**
**తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్**



హైదరాబాద్,ఫిబ్రవరి8ప్రజావినికిడి,సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే
గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు.
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

# మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**



రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ్గ÷నాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ్గ÷నాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# ఢిల్లీ గడ్డపై కమల వికాసం



**న్యూఢిల్లీ,,ఫిబ్రవరి8**ప్రజావినికిడి,
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మధ్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి
తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్వీందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రెస్ కాలనీ పార్కు యోగా చీఫ్ లక్కీ మాధవరెడ్డి. సీనియర్ జర్నలిస్ట్ విశ్వనాథ్ గుప్తా..





ప్రజావినికిడి(చంపపేట్):
బాకారం జాగీర్ మొయినాబాద్ పరిధిలో గల డ్రీమ్ వ్యాలి రిసార్ట్స్ లో నిర్వహించిన యోగ శిక్షకురాలుదువ్వ సాయి కుమారి దువ్వ సతీష్ చంద్ర కూతురు వివాహం సందర్భంగా చంపపేట్ డివిజన్ ప్రెస్ కాలనీ పార్క్‌యోగ ఛీఫ్ లక్కి మాధవరెడ్డి తో పాటు ప్రెస్ కాలనీ యోగ, సెంటర్ ఇంచార్జి కాయితి లక్ష్మరెడ్డి, కాయితి విజయ లక్ష్మి,కాసు మహేశ్వర్ రాజు,కాసువీణ,పల్లికొండ విశ్వనాథ్ గుప్తా,పల్లికొండ స్వాతి,లత,ధరణి, సుజాత,యోగ సాధకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు మీ జీవిత దాంపత్యం సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాం అన్నారు. ఈ వివాహ కార్యక్రమంలో నిశాంత్,సమ్ విత్,తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ముదావత్ గోవింద్ నియామకం..




ముదావత్ గోవింద్ కు నియాయమక పత్రం అందజేస్తున్న రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి హర్షలత.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి..

ప్రజావినికిడి, (రంగారెడ్డి): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేటకు చెందిన ముదావత్ గోవిందును నియామిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేసి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదావత్ గోవింద్ మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అములు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి..సంక్షేమమే అజెండా గా పనిచేస్తుందని అన్నారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకాన్ని సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి తమలపాకుల హర్షలత ఇతర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకానికి సహకరించిన తమలపాకుల హర్షలతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం..

## కుత్బుల్లాపూర్ మధ్య తరగతి..చిన్నతరగతి పత్రికల సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు...

## డా:ఎల్లంపల్లి సభాధ్యక్షతన పలు తీర్మానాల విజయవంతం..

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగిన కార్యక్రమం.. సంపూర్ణ మద్దతు తెలిపిన విలేకరుల బృందం..




ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్) ఫిబ్రవరి 8:
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చిన్న, మధ్య తరగతి పత్రికల విలేకరుల సమావేశం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు.పలు సమస్యలపై చర్చించిన జర్నలిస్టులు చిన్న, మధ్యతరగతి పత్రికల విలేకరుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులు హడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ సభ్యులుగా మాదగారి సుగ్రీవుడు,డప్పు రామస్వామి, గుడుగుల నర్సింగ్ రావు,డా.ఎల్లంపల్లి నర్సింలు,జుట్టు సాయి,కృష్ణ పంతులు, పి.గణేష్, గోపాల్ రెడ్డి, బాన్సాడ వెంకటేష్, వాసాల బాలరాజ్, ఆకుల రమేష్, రాజమణి,మంజుల రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని తోటి జర్నలిస్టులు షాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ,చిన్న, మధ్య తరగతి పత్రికల జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. వీరికి స్థానిక కేబుల్ టీవీ అసోసియేషన్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు.

# అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పార్య పుస్తకాలలో పొందుపరచాలి..

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ కి వినతి



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):(డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల పార్యపుస్తకాలలో పొందుపరిచేలా చూడాలని శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసిఅధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు,కె.యం.ప్రతాప్ ని కోరిన ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ అవిజె జేమ్స్,సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ యేసు రత్నం,ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ అమర్ బాబు,హెచ్ఎయల్, సత్తయ్య,జి.జె రత్నం తదితరులు. ఈ సందర్భంగా ప్రతాప్ స్పందించి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లి,ప్రభుత్వంతో చర్చించి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పార్యపుస్తకాలలో పొందుపరచడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# స్పోర్ట్స్ మీట్ ద్వారా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ట్రస్మా చేస్తున్నకృషి అభినందనీయం.

## ఎమ్మెల్యే కె.పి. వివేకానంద..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ ట్రస్మా ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విజయవంతంగా ముగిసింది. ఈ వేడుకల్లో 70 ప్రైవేట్ పాఠశాలల నుండి సుమారు 4,000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.క్రీడా పోటీల్లో కబడ్డీ (గుర్ల్స్, బాలురు), ఖోఖో (గుర్ల్స్, బాలురు),100 మీటర్ల, 200 మీటర్ల, 400 మీటర్ల పరుగుపందెం,రిలే రేస్, హై జంప్, షాట్ పుట్ వంటి విభాగాలతో పాటు వ్యాసరచన, ఎలక్యూషన్,డ్రాయింగ్ వంటి సృజనాత్మక పోటీలు కూడా నిర్వహించారు.
ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేకానంద విజేతలకు బహుమతులు అందజేస్తూ, విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కే. శ్రీనివాస చారి,ప్రధాన కార్యదర్శులు జి. తిరుపతి రెడ్డి,కే.నర్సి రెడ్డి,కోశాధికారి కే. శ్రీకాంత్,ఇతర మండలాధికారులు, సభ్యులు,పాఠశాలల కరెస్పాండెంట్లు హాజరై విద్యార్థులను అభినందించారు.



# ఇందు ఇంటర్నేషనల్ స్కూల్ లో ఫన్ ఫెయిర్

ప్రజావినికిడి,(నాగోల్): విద్యార్థి దశ నుంచే పిల్లలు ను వ్యాపార రంగంల వైపు ప్రోత్సాహించాలని కేవలం ఉద్యోగులుగా మిగిలిపోనివ్వొదని ఇందు ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ఎస్ అరుణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హిందూ ఇంటర్నేషనల్ స్కూల్ జిఎస్ఐ బండ్ల గూడ లో శనివారం నిర్వహించిన ఫన్ ఫేయిర్ 2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్యామ్ కిట్ సంస్థ అధినేత గౌతమ్ సిద్దార్థ్ ,పక్క నాన్ వేజ్ రెస్టారెంట్ చీఫ్ చెఫ్ ప్రణవీ సిద్దార్థ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఫుడ్ స్టాల్స్,గేమ్ స్టాల్స్, డ్యాన్స్ ఏరియా,ఆర్ట్ మరియు క్రాఫ్ట్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇలా ఏర్పాటు చెసి వాటిని సేల్ చేశారు. దీని వల్ల విద్యార్థులకు వ్యాపారం ఎలా చేయాలో విద్యార్థి దశ నుంచే అలవడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఇవీ అమ్మగా వచ్చిన డబ్బులను విద్యార్థుల కోసమే కెటాయిస్తామని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీకళ అన్నారు. ఈ కార్యక్రమం ఇంత ఘనవిజయం సాధించాడాని కారణం మా ఇంచార్జీ ఉపాద్యాయులు,ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులే నని పాఠశాల డైరెక్టర్ శశాంక్ అన్నారు.

# మార్చి 1 నుంచి లాసెట్, మార్చి 3 నుంచి ఇసెట్ దరఖాస్తులు

హైదరాబాద్ ప్రజావినికిడి:
రాష్ట్రంలో న్యాయ విద్యలో ప్రవేశాలకు నిర్వహించే టిజిలాసెట్, పిజిఎల్‌సెట్, లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజిఇసెట్ పరీక్షల షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. లాసెట్, ఇసెట్ నిర్వహణకు శనివారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన ఆయా సెట్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయా సెట్ల షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఒయు వైస్ ఛాన్సలర్ మొలుగరం కుమార్, లాసెట్ కన్వీనర్ విజయలక్ష్మి, ఇసెట్ కన్వీనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. లాసెట్, ఇసెట్ ప్రవేశ పరీక్షలను ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతుంది. లాసెట్ పరీక్షకు ఈనెల 25వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసి, మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తు సమర్పణకు ఏప్రిల్ 15 చివరి తేదీ. జూన్ 6వ తేదీన ఉదయం 9.30 నుంచి 11 వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి 2 వరకు మూడేళ్ల ఎల్‌ఎల్‌బి, సాయంత్రం 4 నుంచి 5.30 వరకు ఐదేళ్ల ఎల్‌ఎల్‌బి, ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష జరుగనున్నది. అలాగే లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజి ఇసెట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. ఈ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్‌ను ఈ నెల 25న విడుదల చేసి, మార్చి 3 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు.

# గండి మైసమ్మ చౌరస్తా లో బిజెపి నాయకుల విజయోత్సవ సంబరాలు..

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):భారతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిధిగా ఢిల్లీలో బీజేపీ విజయడంకా మోగించిన సందర్భంగాగండిమైసమ్మ చౌరస్తాలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకునివిజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ,దేశంలో ఏ రాష్ట్ర%శీ% లో ఎలక్షన్ పెట్టిన మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఛత్తీస్గడ్ రాజస్థాన్ హర్యానా ఈరోజు ఢిల్లీ ఇలా ప్రతి రాష్ట్రం లో మోడీ పాలనకు పట్టం కడుతున్నారు అంటే ప్రధాని చేపడుతున్న అనేక సంక్షేమ పతకాలు,దేశ భద్రత, మొన్న పెట్టిన జన రంజకమైన బడ్జెట్ మధ్యతరగతి పది లక్షల లోపు ఇన్కమ్ టాక్స్ మాఫీ చేసిన సందర్భంగా ముందుగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యాంరావ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్,బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ,శ్రీశైలం యాదవ్,సీనియర్ నాయకులు ఎస్. సత్యనారాయణ రెడ్డి,సత్తిరెడ్డి, ఆకుల మల్లేష్,పిట్ల లక్ష్మణ్,మేడోజు రమేష్ చారి, యువమోర్చ కన్వినర్ ఆకుల విజయ్,ఎస్టీ మోర్చా నాయకులు ఎం వెంకటేష్ నాయక్, సోషల్ మీడియా కన్వినర్ భానుప్రసాద్ గౌడ్,యశ్వంత్ రెడ్డి, అనిల్, జీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఢిల్లీ బీజేపీ విజయోత్సవ బౌరంపేట్ సంబరాలలో మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ మంగమ్మ,జీఎస్ ఆర్ నర్సింహా చారి,డి సీతారాంరెడ్డి,ఎస్ సత్తిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి,కొమ్ము ప్రశాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక




# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

## : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు,కాలనీ సంఘం సభ్యులు, మహిళలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అదే విధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరవింద్ నాయుడు కోడలి వివాహంలో పాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజాద్, నరేందర్ రెడ్డి,బుచ్చి రెడ్డి, వేణు గౌడ్ పాల్గొన్నారు.?

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్..

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..

## రూ.1.75 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట దేవమ్మ బస్తీకి చెందిన వై.రమేష్ మరియు సూరారం కాలని ఎన్టీఆర్ నగర్ కు చెందిన డి.సునంద ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ,ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సదరు కుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.1.75 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ,126 డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్,130 డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్,వార్డు సభ్యురాలు ఇంద్రా రెడ్డి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి విజయకేతనం..



ప్రజావినికిడి,(అంబర్ పేట్): ఢిల్లీలో రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయకేతనం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నగర కార్యాలయం, బర్కత్పురా చమన్ వద్ద ప్రజలకు మిఠాయిలు పంచుతూ శుభాకాంక్షలను అంబర్పేట బిజెపి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్,సి.కృష్ణ గౌడ్, కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్,కేసరి నర్సింగరావు యాదవ్, శ్యామ్ రాజ్,సుభాష్ పటేల్ గౌడ్, నాగభూషణం చారి, కృష్ణ కుమార్,షీర్ సాగర్,అరవింద్, డివిజన్ అధ్యక్షులు బల్వీర్,ప్రశాంత్ జోషి, నరేష్ గౌడ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల మహాధర్నా

## తెలంగాణకు ద్రోహం.. -బడా బాబులకు భోజ్యం..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ హైదరాబాదులో మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రగతి నగర్ సుందరయ్య భవన్లో పోస్టర్ను విడుదల చేయటం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు బి వెంకటరామయ్య, మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాల పెంపుదల గాని ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గాని ఈ బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు లేవన్నారు.పైగా యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోర్సును అమలు జరపాలని సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారన్నారు. పని గంటలు 8 గంటల నుండి12 గంటలు చేయాలని కార్పొరేట్స్ పదేపదే మాట్లాడుతున్నారన్నారు:40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలు బడ్జెట్లో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పీ చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. భారతీయ భీమా రంగంలో 100 శాతం ఎఫ్ డి ఐ ప్రకటించి విదేశీ కార్పొరేట్ల చేతుల్లోకి భీమారంగాన్ని పెట్టేందుకు సిద్ధమైందన్నారు.16 శాతం జనాభా ఉన్న ఎస్సీలకు కేవలం ఐదు శాతం 15% గా ఉన్న మైనార్టీల సంక్షేమానికి కేవలం 0.05 మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారుబీసీ సంక్షేమం ఊసే లేదన్నారు.తెలంగాణ పట్ల రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గత 11 ఏండ్లుగా కేంద్ర బిజెపి ప్రభుత్వ వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు.విభజన హామీలు నెరవేర్చలేదన్నారు. విద్యుత్తు ఇతర కీలక రంగాలను ప్రైవేటుపరం చేసే సంస్కరణలను పాటించే రాష్ట్రాలకు కేంద్రం నుండి అదనంగా నిధులు ఇస్తామని బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు అన్నారు. విద్యుత్తు సింగరేణి ఆర్టీసీ వంటి అనేక రంగాలను అమ్మకానికి పెట్టారన్నారు.రేవంత్ సర్కార్ బాధ్యత మాటేమిటి? రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై అఖిలపక్షాన్ని పిలిచి చర్చించవచ్చు అన్నారు.కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నం చేయవచ్చు అన్నారు.రాష్ట్రంలో అందర్నీ కలుపుకుపోయే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా ప్రభుత్వ హామీలకు అనుగుణంగా ఆరు గ్యారెంటీ ల అమలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు తగిన విధంగా కేటాయింపులు చేపట్టాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక డిమాండ్ చేస్తుంది అన్నారు. సోమవారం 10వ తేదీ ఇందిరాపార్కు వద్ద జరిగే ప్రజాసంఘాల ధర్నాలో కార్మికులు మహిళలు యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం చంద్రశేఖర్,ఎన్ బాల పీరు,జీ వెంకట్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ..

**భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు భజనలు..**

**విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం..**

**భక్తులకు అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి షాద్ నగర్ ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో 41సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావును దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,విష్ణు సహస్రనామ పారాయణ మండలి సభ్యులు నక్క నరసింహులు యాదవ్,ఆదిరాల కలమ్మ, శంకరయ్య, భూపాల్ రెడ్డి, పరశురాం,శ్రవణ్ కుమార్,భజన భక్త బృందం సభ్యులు వసంత రావు, అన్నారం రఘు గౌడ్, రాఘవేందర్ గౌడ్, గడ్డమీది రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్,రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్, గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్,రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలుపు చారిత్రాత్మకం..

**అవినీతి పాలనను తిరస్కరించిన ఢిల్లీ ప్రజలు.. దేశంలో ఆదరణ కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

**రాజకీయాలలో మార్పు తెస్తానని అవినీతిలో కూడుకుపోయిన కేజ్రీవల్..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..**

**షాద్ నగర్ చౌరస్తాలో ఢిల్లీ విజయోత్సవాలు నిర్వహించిన బిజెపి శ్రేణులు..**






ప్రజావినికిడి,(షాద్ నగర్):
ముందు నుండి ఉహించిన విధంగానే ఢిల్లీలో 26 సంవత్సరాల తర్వాత నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం రోజు షాద్ నగర్ ముఖ్య కూడలిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య నేతృత్వంలో బిజెపి విజయోత్సవాలను నిర్వహించి,అనంతరం స్వీట్లతో సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,వెంకటేష్ గుప్త,వంశీ కృష్ణ,చెట్ల వెంకటేష్,మల్చలం మురళి,మోహన్ సింగ్,మల్చలం రాము తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని,ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపానను కోరుకున్నారని అందుకే బిజెపి కి పట్టం కట్టారని అన్నారు.ప్రియతమ నేత నరేంద్ర మోడీ నాయకత్వంలో 26 సంవత్సరాల తరువాత బిజెపి ఘన విజయం సాధించిందని అన్నారు.అరవింద్ కేజ్రీవల్ ఢిల్లీ రాజకీయాలలో అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అన్నా అజారే వెంట ఉంటూ వారి ముసుగులో రాజకీయాలలోకి వచ్చిన తర్వాత, కేజ్రీవల్ నిజస్వరూపాన్ని ఢిల్లీ ప్రజలు తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టింది అదేవిదంగా తెలంగాణాలో ఉద్యమం ముసుగులో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నిజస్వరూపాన్ని తెలంగాణా ప్రజలు తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టిందని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణాలో బీఆర్ఎస్ కు స్థానం లేదని అదేవిదంగా కాంగ్రెస్ యొక్క మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు.ఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని,ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపాలనను కోరుకుంటున్నారని అన్నారు.దేశంలో రోజురోజుకు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరణ కోల్పోతుందని అన్నారు.రాజకీయాలలో మార్పు తెస్తానని అధికారం లోకి వచ్చి అవినీతిలో కొడుకుపోయిన కేజ్రీవల్ ను ఓటమి పాలు చేసారని,ఆప్ పార్టీ లో ఢిల్లీ ప్రజలు అందరిని ఓడించారని అన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,భవిష్యత్ లో తెలంగాణా లో కూడా బిజెపి అధికారంలోకి రాబోతుందని,అదేవిదంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ,ఢిల్లీ ప్రజలు సూపరిపాలనకు పట్టం కట్టారని,అవినీతిని తిరస్కరించారని అన్నారు.భవిష్యత్ లో కూడా తెలంగాణా లో బిజెపి అధికారంలోకి వస్తుందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో జె. నర్సింహా,ఎంకనోళ్ల వెంకటేష్,మహేందర్ రెడ్డి,పసుపుల ప్రశాంత్,రంగన్న, బాల్ రెడ్డి,సాయి గౌడ్,శివా నందు,గణేష్, నర్సింహా,నరేష్, గజ్జల ప్రవీణ్,విజయ్,సురేష్,కిషన్ నాయక్,రమణ, రవి నాయక్,శంకర్ నాయక్, ఆంజనేయులు తదితర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ

# చారిత్రాత్మక విజయం..

### డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయి.. : బుక్క వేణుగోపాల్..



ప్రజావినికిడి, (శంషాబాద్): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఈరోజు వెలువడిన ఫలితాలలో ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ కోటలు బద్దలుకొట్టి ఘన విజయం సాధించిన శుభ సందర్బంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ, చౌద్దరిగూడ గ్రామలలో స్థానిక నాయకులతో కలిసి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నానావల్ల కుమార్ యాదవ్, నర్కుడ మాజీ సర్పంచ్ సునిగంటి సిద్దులు,శంషాబాద్ మండల ఉపాధ్యక్షులు బూరుకుంటా సంజీవ,బిజెపి నాయకులు ఎలాగని నగేష్ గౌడ్,మామిళ్ళ మల్లేష్, నీరటి మల్లేష్, కనకమామిడి కిట్టు,వెంకటేష్, వినోద్ కుమార్,వీరేష్,బక్క అర్జున్,సాయి కిరణ్,నడ్డిగఢ మోహన్,బక్క రమేష్,లింగం జంగయ్య,నాగమల్లి శేఖర్,శ్రీకాంత్ గౌడ్ మెడిబాయ్ శ్రీనివాస్,కుమారి భాస్కర్,మన్నే ప్రవీణ్,కిరణ్ గౌడ్,మహేష్ గౌడ్, ఎలాగల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక ప్రగతిలో సింగరేణి పాత్ర కీలకం..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ తొలి సమావేశం నిర్వహించిన చైర్మన్ వీర్లపల్లి శంకర్..





ప్రజావినికిడి,(షాద్ నగర్): శనివారం రోజు హైదరాబాద్ లోని అసెంబ్లీ లో ప్రభుత్వ సంస్థల కమిటీ తొలి సమావేశం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్వహించారు.ఈ సమావేశానికి ఎనర్జీ ప్రిన్సిపుల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా,సింగరేణి చైర్మన్ అలాగే మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరామ్, తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి,అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు,కమిటీ సభ్యులు మక్కాన్ సింగ్ ఠాగూర్,సంజీవ రెడ్డి, తాత మధు,మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెండి, తోట లక్ష్మీ కాంత రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సింగరేణి దేశ,రాష్ట్ర ప్రగతిలో కీలకం అని పేర్కొన్నారు.సింగరేణి లాభాల బాటలో పయనిస్తూ అత్యధిక లాభాలను నమోదు చేయటం శుభపరిణామం అని తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు రూ.4,701 కోట్లు కాగా ఇందులో రూ.2,412 కోట్లలో 33 శాతం కింద రూ.796 కోట్లను కార్మికులకు పంచడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు.సింగరేణి ప్రాంతాల్లో అభివృద్ధి కోసం డీ.ఎం.ఎఫ్.టీ నిధులను సి.ఎస్.ఆర్ నిధులను ప్రణాళిక బద్దంగా వాడుకోవాలని చెప్పారు.అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ బోర్డు ను పెట్టాలని కోరారు.అలాగే మెడికల్ బోర్డు లో ఉన్న ఖాళీలను నింపాలని కోరారు. అతి త్వరలో సింగరేణి ఏరియాలో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సందర్శించడం జరుతుందని తెలిపారు.శనివారం రోజు ఉదయం కమిటీ తొలి సమావేశానికి ముందు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ అయిన వీర్లపల్లి శంకర్ అసెంబ్లీ లో తమ కార్యాలయం ను ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎనర్జీ ప్రిన్సిపుల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా,సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరామ్, తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి,అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు,అసెంబ్లీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్క లక్కీ చాన్స్...ఏపీ బీజేపీ నేతల ఆశలు!




అమరావతి,ఫిబ్రవరి8ప్రజావినికిడి, ఏపీ బీజేపీ నేతలు పదవుల కోసం చాలా విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎందుకంటే ఏపీలో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం ఉంది. నాలుగేళ్ళకు పైగా అధికారం చేతిలో ఉంది. దాంతో పదవులు ఇపుడు కాకపోతే మరెప్పుడు అన్నట్లుగా కమలనాధులు చాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు.నామినేటెడ్ పదవుల విషయంలోనూ తక్కువ వచ్చాయన్న ఆవేదన ఉంది. ఇపుడు ఎమ్మెల్సీ పదవుల విషయంలో బీజేపీ నేతలు సరికొత్త ఆశలు పెంచుకుంటున్నారు అని తెలుస్తోంది. ఈ మార్చిలో నాలుగు ఎమ్మెల్సీ పదవులు ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అవబోతున్నాయి. అందులో కచ్చితంగా ఒకటి అయితే బీజేపీకి ఇస్తారని అంటున్నారు.

గతంలోనూ బీజేపీకి ఒక ఎమ్మెల్సీ పదవిని 2014 నుంచి 2019 మధ్యలో టీడీపీ అధికారంలో ఉన్నపుడు ఇచ్చింది. అలా సోము వీర్రాజు ఆరేళ్ళ పాటు ఎమ్మెల్సీగా పనిచేశారు ఈసారి కూడా ఒకరికి చాన్స్ దక్కే సూచనలు మెండుగా ఉన్నాయట. ఈ ఒకే ఒక్క సీటు కోసం పోటీ మాత్రం టాప్ లోనే ఉందని అంటున్నారు.

ప్రాంతాల వారీగా సామాజిక వర్గాల వారీగా సీనియర్లు జూనియర్లు కూడా ఈ పదవి కోసం ప్రయత్నాలు తమ వంతుగా చేస్తున్నారు అని అంటున్నారు. పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నామని తమకు పదవి దక్కదా అని కేంద్ర స్థాయి పెద్దల వద్దకే వెళ్ళి కొందరు ప్రయత్నాలు చేసుకుంటున్నారుట. ఇక బలమైన సామాజిక వర్గాలకు పదవి ఇస్తే రాజకీయంగా మేలు జరుగుతుందని అధినాయకత్వం చూస్తోంది అని టాక్.అంతే కాదు పార్టీ కోసం పనిచేసిన వారికి విధేయులకు మరీ ముఖ్యంగా కొత్త వారికి పదవులు ఇస్తే మేలు అన్న తీరున ఆలోచిస్తోంది అని అంటున్నారు. గతంలో ఒకసారి పదవులు పొందిన వారిని పక్కన పెట్టాలని కూడా చూస్తున్నారుట.అయితే సీనియర్లు మాత్రం పట్టు విడవకుండా ప్రయంత్నాలు చేసుకుంటున్నారని అంటున్నారు. ఎమ్మెల్సీ పదవిని దక్కించుకుంటే లక్ కలసి వస్తే ఏకంగా కేబినెట్ బెర్త్ ని కూడా దక్కించుకోవచ్చు అన్న ఆశలు కూడా ఉన్నాయని అంటున్నారు. ఏపీ కేబినెట్ లో బీజేపీకి ఒక మంత్రి పదవే దక్కింది. దాంతో ఎండవ బెర్త్ కోసం ప్రయత్నాలు అయితే చేస్తున్నారు. అందుకే ఎమ్మెల్సీగా ఉంటే మినిస్టర్ రేసులోనూ దూసుకుపోవచ్చు అని కొంతమంది ఆశావహులు చూస్తున్నారుట.

ఇవన్నీ పక్కన పెడితే ఈసారి బీసీల నుంచి ఎమ్మెల్సీని ఎంపిక చేయాలని పార్టీ చూస్తోంది అని అంటున్నారు. దాంతో ఆ సామాజిక వర్గం నుంచి కూడా పోటీ ఎక్కువగా ఉందని అంటున్నారు. ఏది ఏమైనా బీజేపీకి ఇచ్చేది ఒకే ఒక్క ఎమ్మెల్సీ అయితే దాని కోసం ఎంతో మంది పోటీ పడడం జరుగుతోందని అంటున్నారు. అయితే హై కమాండ్ మాటే ఫైనల్. కాబట్టి పార్టీ పెద్దల ఆలోచనలు ఎలా ఉన్నాయో ఎవరికి ఆ లక్కీ చాన్స్ దక్కుతుందో చూడాల్సిందే అంటున్నారు.

## కొడుకు పెళ్లి సందర్భంగా రూ.10 వేల కోట్లు విరాళం ఇచ్చిన అదానీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8**ప్రజావినికిడి, ప్రముఖ పారిశ్రామికవేత్త, బిలియనీర్ గౌతమ్ అదానీ కుమారుడు జీత్ అదానీ (శుక్రవారం) వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. దివా జైమిన్ షాను ఆయన పెళ్లి చేసుకున్నారు. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతిగ్రామ్ టౌన్‌షిప్‌లోని బెల్వెడెరే క్లబ్ ఈ పెళ్లి వేడుకకు వేదికగా నిలిచింది. కేవలం అత్యంత సన్నిహితుల మధ్య నిరాడంబరంగా ఈ వివాహ వేడుక జరిగింది. కాగా, గత నెలలో మహా కుంభమేళాకు వచ్చిన సమయంలో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ తన కుమారుడి వివాహం సాంప్రదాయ పద్ధతిలో చాలా సింపుల్‌గా జరుగుతుందని అన్నారు. అన్నట్టుగానే తన కుమారుడి వివాహాన్ని ఎలాంటి ఆర్భాటాలకు పోకుండా సాదాసీదాగా జరిపించారు. అంతేగాక రూ. 10వేల కోట్లు విరాళంగా ఇచ్చారు. ఈ వివాహ నగదు బహుమతిని వివిధ సామాజిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అందులోనూ ఎక్కువ భాగం ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధిలో భారీ మౌలిక సదుపాయాల కార్యక్రమాలకు నిధులు సమకూర్చడానికి ఉపయోగించనున్నారని సమాచారం. ఇదిలాఉంటే... పెళ్లికి రెండు రోజుల ముందు గౌతమ్ అదానీ 'మంగళ సేవ' అనే కార్యక్రమాన్ని ప్రకటించారు. దీని ద్వారా ప్రతి ఏడాది 500 మంది దివ్యాంగ మహిళల వివాహానికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు విరాళంగా ఇస్తామని తెలిపారు. ఈ మేరకు జీత్, దివా జంట ప్రతిజ్ఞ చేసినట్లు గౌతమ్ అదానీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. ఈ 'మంగళ సేవ' తనకు అపారమైన సంతృప్తిని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ పవిత్ర ప్రయత్నం ద్వారా అనేక మంది వికలాంగులైన ఆడబిడ్డలు, వారి కుటుంబాల జీవితాలు ఆనందం, శాంతి, గౌరవంతో ముందుకు సాగుతాయని గౌతమ్ అదానీ ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా, ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడానికి జీత్ అదానీ బుధవారం నాడు తన నివాసంలో 21 మంది నూతన వధూవరును (వికలాంగ మహిళలు, వారి భర్తలను) కలిసినట్లు గౌతమ్ అదానీ తెలిపారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

### బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్భంగా అధికారంలోకి రానున్న బిజెపికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

### ఢిల్లీ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపికి ఓటేశారు

## వారికి సెల్యూట్ చేస్తున్నా...


### ప్రధాని మోడీ వెల్లడి



ఢిల్లీ ఓటర్లు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే బిజెపికి పట్టం కట్టారని, ఇక అభివృద్ధి బాధ్యత తమదని ప్రధాని మోడీ అన్నారు. 27 ఏళ్లపాటు కాంగ్రెస్, ఆమ్ఆద్మీపార్టీ పాలన చూసిన దిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. అందుకుగానూ ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దిల్లీ ఓటర్లకు సెల్యూట్ అంటూ ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తంచేశారు. భాజపాకు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన సోదరసోదరీమణులకు అభినందనలు తెలియజేశారు. ఇక అభివృద్ధి తమ గ్యారంటీ అన్నారు. 'అభివృద్ధి, సుపరిపాలన విజయం సాధించాయి. ఈ భారీ విజయం కోసం నిర్విరామంగా పనిచేసిన కార్యకర్తల పట్ల గర్వంగా ఉంది. దిల్లీ అభివృద్ధికి, ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి అహర్నిశలు శ్రమిస్తామని హామీ ఇస్తున్నాం. అలాగే భారత్ అభివృద్ధిలో దిల్లీ ముఖ్యపాత్ర పోషించనుంది. ఇక్కడ ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో ముందుకు వెళతాం' అని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. 70 స్థానాలున్న దిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది.

'వేవ్స్ 2025'లో తనను భాగం చేసినందుకు..

# ప్రధాని మోదీకి మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా కృతజ్ఞతలు



హైదరాబాద్:**ఫిబ్రవరి8**ప్రజావినికిడి, వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)లో తనను కూడా భాగం చేసినందుకు మెగాస్టార్ చిరంజీవి ప్రధాని మోదీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అడ్వైజరీ బోర్డులో భాగం కావడం ఆనందంగా ఉందని చిరంజీవి పేర్కొన్నారు. ఈ మేరకు చిరంజీవి తన 'ఎక్స్' వేదికగా ఓ స్పెషల్ పోస్టు పెట్టారు. తనకు దక్కిన అరుదైన గౌరవానికి ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

"గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఈ గౌరవానికి ధన్యవాదాలు. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ అడ్వైజరీ బోర్డులో భాగం కావడం, ఇతర సభ్యులతో కలిసి నా అభిప్రాయాలను పంచుకోవడం నిజంగా ఒక అదృష్టం. ప్రధాని మోడీ ఆలోచనలు భారతదేశాన్ని ముందుకు నడిపిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. వేవ్స్ ఇండియా తాలూకు 'సాఫ్ట్ పవర్'ను ప్రపంచానికి అర్థం అయ్యేలా చేస్తుంది' అని చిరంజీవి ఆ ట్వీట్ పేర్కొన్నారు.

**భారత్‌లో తొలిసారి 'వేవ్స్ సమ్మిట్ 2025'**

వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్) 2025ను తొలిసారిగా భారత్‌లో ఈ ఏడాది చివరలో నిర్వహించాలని కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించిన వేవ్స్‌పై సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో భాగంగా ఈ నెల 7 శుక్రవారం నాడు సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలతో ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ వారి సలహాలు, సూచనలు స్వీకరించారు.ఈ సమావేశంలో మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జున, బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్, సూపర్ స్టార్ రజనీకాంత్, బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్‌ఖాన్, స్టార్ హీరో అక్షయ్ కుమార్, అనుపమ్ ఖేర్, అలనాటి నటి హేమమాలిని, హీరోయిన్ దీపిక పదుకొనే, ముకేశ్ అంబానీ, ఆనంద్ మహీంద్రా తదితరులు పాల్గొన్నారు. ఇంకా పారిశ్రామిక దిగ్గజ సంస్థలు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీతో పాటు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా వంటి వ్యాపారవేత్తలు సైతం పాల్గొన్నారు. సమ్మిట్ కోసం వీరందరి సలహాలు, సూచనలు ఈ సందర్భంగా ప్రధాని తీసుకున్నారు.

# సెలవుపై యూఎస్ఎఐడీ ఉద్యోగులు.. ట్రంప్ ఉత్తర్వులకు బ్రేక్



వాషింగ్టన్ : అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యుఎస్ఎఐడి) లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన ఆదేశాలకు తాజాగా బ్రేక్ పడింది. అమెరికా లోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయంతో విదేశాల్లోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక, ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకు ముందు యూఎస్ఏఐడీని మూసివేయాలి అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు.

యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని, ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ యూఎస్ఏఐడీ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకు , నిధులు సమకూర్చడానికి యూఎస్ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.




# అభిమానుల వల్లే ఆ వ్యాధి బారినపడ్డాను

## : హీరో సిద్ధార్థ్

తమిళ హీరో సిద్ధార్థ్ ఒకప్పుడు లవర్ బాయ్ గా మంచి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను బాగానే అలరించారు. కానీ, ఆ తర్వాత ఉన్నట్టుండి ఒక్కసారిగా డౌన్ అయ్యారు. ఆ మధ్యలో ఆయన చేసిన చిత్రాలు వరుసగా పరాజయం పాలవడం దీనికి ఒక కారణం అని చెప్పొచ్చు. దాంతో ఒక హిట్ కోసం పరితపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ, ఆ హిట్ మాత్రం అతనికి అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఆ తర్వాత హీరోగా కాకుండా కొన్ని సినిమాల్లో గెస్ట్ రోల్స్ లో కూడా కనిపించారు. సిద్ధార్థ్ పలు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి వార్తల్లో నిలిచారు. ఇప్పుడు తన ఫ్యాన్స్‌కు ఓ షాకింగ్ న్యూస్ చెప్పారు. తాను అరుదైన వ్యాధితో బాధపడిన్నట్లు, దానికి కారణం అభిమానులేనని బాంబ్ పేల్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ విషయాన్ని బయటపెట్టారు. "నేను ఒక అరుదైన వ్యాధితో బాధపడుతున్నా. ఆ వ్యాధి నాకు అభిమానుల వల్లే వచ్చింది. చాలా మంది హీరోలు సినీ పరిశ్రమలో స్టార్‌డమ్ కోసం పాకులాడుతూ ఉంటారు. నేను అదే చేశాను. కానీ, స్టార్‌డమ్ వచ్చాక నేను నా ఫ్యాన్స్ కారణంగా అరుదైన వ్యాధి బారినపడ్డాను. దాంతో స్టార్‌డమ్ వచ్చాక ఎంజాయ్ చేయాల్సిన టైమ్ లో చాలా ఇబ్బందులు పడ్డాను. చాలా మంది అభిమానులు నన్ను ఫాలో చేసి నాతో మాట్లాడటానికి ఆసక్తి కనబరిచేవారు. కానీ, నాకు వారితో మాట్లాడాలంటే భయమేసేది. చాలా టెన్షన్ పడేవాడిని. అలా ఎందుకు జరుగుతుందని ఒకసారి ఓ వైద్యుడిని కలిశాను. ఆ సమయంలో నేను పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజాస్టర్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది. ఆ వ్యాధి నుంచి కోలుకోవడానికి నాకు ఏకంగా ఏడెనిమిదేళ్లు పట్టింది" అని సిద్ధార్థ్ చెప్పుకొచ్చారు. ఇక ఆయన మాటలు విన్న ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇలాంటి వ్యాధి కూడా ఉంటుందా? అని ఆశ్చర్యపోతున్నారు.

# అనన్య పాండే యువరాణి వైబ్స్!

అందానికి అందం, ప్రతిభతో మైమరిపిస్తున్న బ్యూటీ అనన్య పాండే. లైగర్ చిత్రంతో ఆశించిన విజయాన్ని సాధించకపోయినా, ఆ తర్వాత సీఆర్‌టీఎల్, కాల్ మీ బే వెబ్ సిరీస్ లలో నటిగా నిరూపించింది. అనన్య ఎనర్జీ, వైవిధ్యమైన నట ప్రదర్శనకు యువతరం ఫిదా అయ్యారు. మరోవైపు అనన్య నిరంతర ఫోటోషూట్లు యూత్ ని టీజ్ చేస్తూనే ఉన్నాయి. తాజాగా అనన్య షేర్ చేసిన ఇన్ స్టా ఫోటోషూట్ వెబ్ లో వైరల్ గా దూసుకెళు తోంది. అందమైన క్రిస్టల్స్ తో డిజైన్ చేసిన స్పెషల్ డిజైనర్ బ్లౌజ్, డిజైనర్ శారీలో అనన్య ఫోటోషూట్ అగ్గి రాజేస్తోంది. ఎంపిక చేసుకున్న దుస్తులకు తగ్గట్టే మెడలో భారీ క్రిస్టలైన్ నెక్లెస్ ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. పింక్ చీరకు కాంబినేషన్ గా తలలో తురిమిన పింక్ ఫ్లవర్స్ అంతే ఆకర్షణను పెంచాయి. అనన్య లుక్ చూడగానే యువరాణి వైబ్స్ అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. ట్రెడిషనల్ గా కనిపిస్తూనే హాట్ కంటెంట్ ని ప్రెజెంట్ చేయడంలో అనన్య తర్వాతే అని పొగిడేస్తున్నారు.ప్రస్తుతం ఈ అద్భుతమైన ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. అనన్య పై ఫోటోషూట్ల పరంగా ప్రయోగాలకు యువతరం ఫిదా అయిపోతోంది. ఓవరాల్ గా అనన్య లుక్ కి మంచి మార్కులే పడ్డాయి.. ఈ కొత్త రూపంపై ఒక రేంజులో కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.







# సూర్య 'రెట్రో' తెలుగు టీజర్ రిలీజ్..

## విడుదల తేదీ కూడా కన్ఫర్మ్!

తమిళ నటుడు సూర్య, దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు కాంబినేషన్ లో వస్తున్న తాజా చిత్రం రెట్రో. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని ప్రకటించిన మేకర్స్... తెలుగు టీజర్‌ను కూడా విడుదల చేశారు. వేసవి కానుకగా మే 1న ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కినట్లు టీజర్ చూస్తే తెలుస్తోంది. మరోసారి సూర్య తన నటనతో ఆకట్టుకున్నారు. అలాగే హీరోయిన్ గా పూజా హెగ్డే.. ఇతర కీలక పాత్రల్లో మలయాళ నటుడు జోజు జార్జ్, జయరామ్, కరుణకరణ్ నటించారు. నాని నటించిన 'దసరా' చిత్రానికి బాణీలు అందించిన సంతోశ్ నారాయణ్ ఈ మూవీకి కూడా సంగీతం అందిస్తున్నారు. సూర్య తన సొంత నిర్మాణ సంస్థ 2డీ బ్యానర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రెట్రో చిత్రాన్ని భారీగా నిర్మించారు.

# టైటిక్ కోసం రాజమౌళి కసరత్తు

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.





# ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె

చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగుపెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్షు కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ

అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎంట్రపెన్యూర్షిప్ ఫెస్టివల్'లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫోటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి.

# తండేల్ రికార్డుల మోత



అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ. ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్శకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది.అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు.దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613